జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 3 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 7

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌కు ఎస్పీ ఆకస్మిక సందర్శన

### - సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపుదలకు దిశానిర్దేశం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అక్కడి పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వివిధ సమస్యలతో స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు ..

వివరాలు 2లో..

## నూతనంగా మంజూరైన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 2 ,ప్రజా జ్యోతి:**

పాల్వంచ మండల పరిధిలోని కోయకట్టు గ్రామంలో ఈ విద్యా సంవత్సరం 2025-26 లో నూతనంగా మంజూరైన ఎంపీపీ ఎస్ కోయగట్టు పాఠశాలకు భవనాన్ని గురువారం జిల్లా శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ ప్రారంభించారు ఈ పాఠశాల భవనానికి గత భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , గ్రామస్థులతో మట్టి ఇటుకలు తయారు చేయించి ఈ భవనాన్ని పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ వారిచే దాదాపు రూ. 3 లక్షల ఖర్చులతో నిర్మాణం చేశారు, అప్పటి కలెక్టర్ ఆదేశాలు మేరకు గ్రామస్తులు ఈ భవన నిర్మాణం పనులతో పాటు గా ఉచితంగా ఇటుకలు తయారు చేసి భవనాన్ని నిర్మించుకోగా, మిగిలిన రేకులు ఇతర పనులకు మూడు లక్షలతో భవనాన్ని పూర్తి చేశారు. ఈ భవనాన్ని శిక్షణ కలెక్టర్ ప్రారంభోత్సవం చేసి విద్యార్థులకు అప్పగించారు. అనంతరం శిక్షణ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగానికి అందించే ఫలాలను సదివినయం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీరామ్ మూర్తి , ఎంపీడీవో నారాయణ, ఏ ఈ ఈ పంచాయతీరాజ్ శ్రీనివాస్ , ఏ ఈ హౌసింగ్ హేమంత్ , బంద్రుగొండ సర్పంచ్ సురేష్ , ఉప సర్పంచ్ వెంకట్రావు , పాఠశాల హెచ్ఎం నూనావత్ బిక్షం, ఉపాధ్యాయులు రవికుమార్ , పంచాయతీ సెక్రెటరీ నారాయణ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### - అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు
### జిల్లా కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 2,ప్రజా జ్యోతి:** జిల్లాలో భూసంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూభారతి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులపై పూర్తి వివరాలతో నివేదికను అందజేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి భూ సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని , సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రతి సమస్యను ప్రాధాన్యంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను బీఎల్ఓల వారీగా, మండలాల వారీగా విభజించి సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, ప్రతి బీఎల్ఓకు లక్ష్యాలను నిర్దేశించి సమయానికి పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని , జనగణనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, తహసీల్దారుల ఐడీ క్రియేషన్‌ను వేగవంతం చేయాలని, జనగణన పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. అదేవిధంగాజిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని, ఇసుక రీచ్‌ల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక రీచ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఇప్పటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పురోగతి, పెండింగ్ కోర్టు కేసులపై కూడా సమగ్ర సమాచారం కోరారు. వచ్చే వారంలో జిల్లాలోని అందరు తహసీల్దారులతో భూభారతి, ప్రజావాణి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్, జనగణన, భూసేకరణ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఇందుకు అవసరమైన పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఈ సెక్షన్ సూపర్డెంట్ స్వర్ణలత, ఏడి మైన్స్ దినేష్, భూసేకరణ అధికారి యాసిన్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్ల చేతిలో బలైన అటవీ జంతువులు

- అసలు నిందితులను కాపాడేందుకు అమాయకుల బలి..?
- జిల్లా అధికారులకు సమాచారం అందించడంలో ఆలస్యం ఎందుకు..?
- ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు
- ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వాడే రాజీకి రంగం సిద్ధం చేశాడా..?




**కొత్తగూడెం, ఏప్రిల్ 2 ( ప్రజాజ్యోతి ) :**

అడవిలో సంరక్షించాల్సిన వన్యప్రాణులు వేటగాళ్ల చేతిలో బలైపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం హమాలి కాలనీ పరిధిలో వెలుగులోకి వచ్చిన అటవీ జంతువుల వేట ఘటన ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. రెండు అటవీ జంతువుల మాంసం విక్రయం చేసే ముఖ్య వ్యక్తులను తప్పించేందుకు రాజీ ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు లక్ష్మీదేవిపల్లి మండలంలో సంచలనం సృష్టిస్తున్నాయి. స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా వన్యజీవి మాంసం విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు దాడులు నిర్వహించి రెండు మృత జంతువులను స్వాధీనం చేసుకున్నారు. అయితే దాడి తర్వాత జరిగిన పరిణామాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితులను తప్పించేందుకు మొత్తం వ్యవహారాన్ని రూ. 2 లక్షలతో ముగించే ప్రయత్నం జరిగిందా అనే ప్రశ్నలు స్థానికంగా లేవుతున్నాయి. వేటలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులు బయటపడకుండా అమాయకులను ముందుకు నెట్టే ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దాడుల సమయంలోనే ఆ ప్రాంత ప్రధాన సూత్రధారి అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం వెలుగులోకి రావడం కేసుకు కొత్త మలుపు తీసుకొచ్చింది. ఇదే సమయంలో ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వ్యక్తే తరువాత రాజీ దిశగా కదిలాడన్న ప్రచారం మరింత సందేహాలకు కారణమవుతోంది. మాంసం విక్రయించేందుకు అటవీ జంతువులను హతమార్చిన సమాచారం అందుకున్న కొంతమంది అధికారులు దాడులు జరిపిన ఘటనపై జిల్లా ఉన్నతాధికారులకు తక్షణ సమాచారం చేరడంలో జరిగిన ఆలస్యం కూడా చర్చనీయాంశమైంది. కీలక సమయంలో..

వివరాలు 2లో..

# వేటగాళ్ల చేతిలో బలైన అటవీ జంతువులు

(మొదటీ పేజీ తరువాయి)

సమాచారం ఇవ్వకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటి..? ఎవరైనా ప్రభావం చూపించారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా ఈ దాడిలో ఇద్దరు నిందితులను ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం ఉంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. జిల్లాలో అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ బలహీనంగా ఉండటంతోనే ఈ ప్రాంతంలో వేటగాళ్లు రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అడవిలో వేటాడి జంతువుల మాంసాన్ని గుట్టుగా ఇతర ప్రాంతాలకు తరలించడం ఒక నెట్‌వర్క్‌గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వన్యప్రాణుల సంరక్షణలో నిర్లక్ష్యం కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని వన్య ప్రాణి ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.

**ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వాడే రాజీకి రంగం సిద్ధం చేశాడా..?**

ఉమ్మడి చాతకొండ పరిధిలో ఫారెస్ట్ అధికారుల దాడులకు సంబంధించిన కీలక ఘటనల్లో ఒకే వ్యక్తి అనేక మార్లు సమాచారం అందించినట్లు ప్రచారం జరుగుతోంది. అటవీ జంతువుల వేట గురించి వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో కూడా అదే వ్యక్తి అధికారులకు సమాచారం చేరావేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఇదే వ్యక్తి తరువాత నిందితుల పక్షాన రాజీ ప్రయత్నాలకు దిగాడన్న వార్తలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. సమాచారం ఇచ్చిన వ్యక్తే ఎందుకు రాజీకి ప్రయత్నించాడు..? అతని అసలు ఉద్దేశ్యం ఏమిటి..? అన్న ప్రశ్నలు ఉత్కంఠ రేపుతున్నాయి. గతంలో కూడా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఫారెస్ట్ అధికారులతో కలిసి దాడులు జరిపించడంలో ఈ వ్యక్తి పాత్ర ఉందని విమర్శలు ఉన్నాయి. ప్రతి కీలక ఘటనలో అతని ప్రమేయం కనిపించడం వెనుక ఉన్న అసలు కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




వేటగాళ్లను కాపాడే ముసుగులోనే వారిని పట్టించే విధంగా వ్యూహం అమలు చేస్తున్నాడా..? లేక రెండు వైపులా ప్రభావం చూపే ప్రయత్నం చేస్తున్నాడా..? అన్న సందేహాలు ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి. అయితే మరోవైపు వన్యప్రాణులను వేటాడిన వారిని పట్టుకోవడంలో అతని పాత్రను కొందరు ప్రశంసిస్తున్నారు. వన్యప్రాణి ప్రేమికులు మాత్రం నిందితులను అదుపులోకి తీసుకురావడంలో సహకరించినందుకు అభినందనలు తెలుపుతున్నారు.

# పాల్వంచ ఖేల్ ఇండియా ఆర్చరీ సెంటర్ కు చెందిన విద్యార్థి ప్రతిభ

**- విద్యార్థి విక్రాంతును అభినందించిన జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 2,ప్రజా జ్యోతి:** పాల్వంచలోని ఖేల్ ఇండియా ఆర్చరీ సెంటర్ కు చెందిన మేకల విక్రాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పథకాన్ని కైవసం చేసుకున్నారు, ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరులో మార్చి 26 నుండి 37 వరకు నిర్వహించిన ఎన్టిపిసి చెరుకూరి లెనిన్ ,వోల్గా మెమోరియల్ కిడ్స్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో ఇండియన్ గ్రౌండ్ విభాగంలో మేకల విక్రాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పథకాన్ని కైవసం చేసుకున్నాడు, ఈ సందర్భంగా మేకల విక్రాంత్ , ఆర్చరీ కోచ్ తానం కళ్యాణ్ తోపాటు విద్యార్థి తల్లిదండ్రులు గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ను కలిశారు ,ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ విద్యార్థి విక్రాంతను అభినందించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో పథకం సాధించడం అభినందనీయమన్నారు ,భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ ప్రారంభం రెడ్డి పాల్గొన్నారు.

# చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌కు ఎస్పీ ఆకస్మిక సందర్శన

తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరువాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా సైబర్ క్రైమ్స్ కోఆర్డినేషన్ సెంటర్‌ను సందర్శించారు. జిల్లాలో నమోదైన సైబర్ నేరాల వివరాలు, వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం పరస్పర సమన్వయంతో పనిచేసి సైబర్ నేరాలను అరికట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ అశోక్, సీఐ జితేందర్, చుంచుపల్లి ఎస్సైలు రవి, ఉమ, జుబేదా తదితరులు పాల్గొన్నారు.

# ఇరవెండి గ్రామసభ రసాబాస

**-మహిళల చీరల పంపిణీ విషయంపై రచ్చ**
**-ప్రత్యేక పాలనలో ఐటీసీ సిఎస్ఆర్ నిధులతో తీర్మానం లేకుండానే డ్రైనేజీ నిర్మాణ పనులు**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఇరవెండి గ్రామపంచాయతీలో గురువారం గ్రామసభ రసాభాసగా జరిగింది. గ్రామ సభలో పలు సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బిజెపి నాయకుడు బాలు నాయక్ గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనలో ఐటిసి సిఎస్ఆర్ నిధులతో ఎలాంటి తీర్మానం లేకుండానే డ్రైనేజీ పనులు చేయించారని సభలో అధికారులను నిలదీశారు. దీంతో గ్రామసభ రసాభాసగా మారింది. అనంతరం గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ గుండి బాబురావు, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు, ఐకెపి ఎపిఎం హేమంతిని, పంచాయతీ కార్యదర్శి స్పందన, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, తాళ్లూరి రాధాకృష్ణ, పలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# కులవ్యవస్థ రద్దు చేయాలని గద్దల రమేష్ డిమాండ్

**పాల్వంచ, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ దేశంలో కులవ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ, న్యాయవ్యవస్థ ముందు ఎస్సీ హోదాను రద్దు చేయడం కాకుండా దేశంలోని కులవ్యవస్థనే నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకనాడు అఖండ భారతంగా ఉన్న దేశం విభజనకు కులవ్యవస్థ కూడా కారణమైందని ఆయన అభిప్రాయపడ్డారు. హిందూ ధర్మం ఇతర దేశాలపై ప్రభావం చూపకపోయినా, ఇస్లాం, క్రైస్తవ మతాలు భారతీయులను ప్రభావితం చేయడానికి కులవ్యవస్థే కారణమని వ్యాఖ్యానించారు. దేశంలో దళితులు క్రైస్తవ మతం స్వీకరించినపుడు వారి ఎస్సీ హోదాను రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పును ఆయన ఖండించారు. క్రైస్తవ మతంలో ఉన్న బీసీ, ఓసీ వర్గాలకు ఇటువంటి నిబంధనలు లేవని పేర్కొన్నారు. అదే సమయంలో ఓసీలకు ఈడబ్ల్యూఎస్ కింద 10 శాతం రిజర్వేషన్లు లభిస్తున్నప్పుడు, ఎస్సీలకు మాత్రమే ఎందుకు రిజర్వేషన్లు నిరాకరించాలన్న ప్రశ్నను ఆయన లేవనెత్తారు.



# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,ఏప్రిల్02,ప్రజాజ్యోతి:** గ్రామాల్లో ఏళ్లుగా సొంతింటిని కట్టుకోవాలనే కలను సామాన్య ప్రజలకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గృహప్రవేశ సమయంలో లబ్ధిదారుల కళ్ళలో కనిపించినఆనందం, భావోద్వేగం చూస్తుంటే,ఇంటి నిర్మాణ విషయంలో గత ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం వహించిందో స్పష్టమవుతోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. టేకులపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారుల గృహప్రవేశం కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. టేకులపల్లి గ్రామ పంచాయతీకి చెందిన లబ్దిదారి అంబాల పార్వతి, గోలియాతండా పంచాయతికి చెందిన ఊసకోయల స్రవంతి నూతన ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని రిబ్బెన్ కట్ చేసి నూతన గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించా రు. తమ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కి ఆడబిడ్డలు బొట్టు పెట్టి,హారతులతో ఘన స్వాగతం పలికారు. లబ్దిదారి దంపతులను ఎమ్మెల్యే కోరం కనకయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి,ఏఈ గణేష్,మండల అధ్యక్షులు దేవా నాయక్ ,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన నూతన పాలక వర్గం

**ఆళ్ళపల్లి, ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభలు ప్రజల భాగస్వామ్యంతో ఉత్సాహంగా సాగాయి. మర్కోడు గ్రామ పంచాయతీలో జరిగిన సభలో ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ పాల్గొని, గత రెండేళ్లలో ప్రభుత్వం గ్రామానికి చేకూర్చిన లబ్ధిని. అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఉపసర్పంచ్ సతీష్ తన ప్రసంగంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో పనిచేస్తోందని, అందులో భాగంగానే మర్కోడు పంచాయతీ పరిధిలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు గత రెండేళ్ల కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్ కార్డులు. ఇతర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. “ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక” ద్వారా గ్రామంలోని



మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామంలోని విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును పర్యవేక్షించడంలో పంచాయతీ పాలకవర్గం. నూతన సర్పంచ్ ఎల్లప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కుమార్ రాజా ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ లక్ష్యాలను వివరించగా, సర్పంచు సుతారి రమాదేవి. అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు బాబులాలు, కార్యదర్శులు రాధాకృష్ణ, ఇతర శాఖల అధికారులు ఈ సభలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఆదర్శ జీవితాలకు మార్క్సిస్టు కార్యాలయాలే దేవాలయాలు

**- ఆదర్శ వివాహాలకు ప్రభుత్వం ప్రోత్సాహకం పెంచాలి**

**- సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి**



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 2 , ప్రజాజ్యోతి :** కులాంతర వివాహాలను చేసుకుని ఆదర్శవంతంగా జీవించాలి అనుకునే వారికి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యాలయాలు దేవాలయాలని కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక చందర్రావు భవనంలో ఎట్టపాక మండలానికి చెందిన గొల్ల నవీన్ మేడిపల్లి కేశవి ల ఆదర్శ వివాహానికి నర్సారెడ్డి ఆచార్యులుగా వ్యవహరించి వివాహ వేడుకలను జరిపించారు. ఈ సందర్భంగా ఏం బి నర్సారెడ్డి మాట్లాడుతూ ఆదర్శ వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం వెంటనే విడుదల చేయడంతో పాటు ఆ మొత్తాన్ని సైతం పెంచాలని కోరారు. కుల రహిత సమాజ స్థాపన కోసం ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సిపిఐ ఎం కార్యాలయంలో ఎన్నో ఏళ్లగా కులాంతర ఆదర్శ వివాహాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మార్క్సిస్టు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఎంతోమంది కులాంతర వివాహాలను చేసుకుని సమాజంలో ఆదర్శంగా జీవిస్తున్నారని అన్నారు. గొల్ల నవీన్ మేడిపల్లి కేశవి ఇరువురు ఆదర్శ వివాహం చేసుకునేందుకు సిద్ధపడి సిపిఐ ఎం కార్యాలయాన్ని వేదికగా ఎంచుకోవడం అభినందనీయమని వారు ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఇరువురి కుటుంబ పెద్దలతో మాట్లాడి వారిని ఒప్పించి ఈ వివాహ వేడుకలను నిర్వహిస్తున్నామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ వివాహ వేడుక సైతం మూఢ విశ్వాసాలకు భిన్నంగా ఒకరిపై ఒకరికి నమ్మకం విశ్వాసం పెంపొందించే విధంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తున్నామని అన్నారు. వివాహ వేడుకల పేరుతో ఆడంబర ఖర్చులను తగ్గించే విధంగా మార్క్సిస్టు పార్టీ ఆదర్శ వివాహాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంబేద్కర్ కలలు కన్నా కుల రహిత సమాజం నిర్మించాలంటే ఇటువంటి ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ వివాహ కార్యక్రమానికి ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీత లక్ష్మి అధ్యక్షత వహించగా తెలుగుదేశం పార్టీ ఇట్టపాక మండల నాయకులు చందు ఐద్వా నాయకులు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ఉస్తేల జ్యోతి ఎం సుబ్బలక్ష్మి వై పూర్ణిమ సత్యవతి నాగలక్ష్మి అంజిబాబు సిపిఎం నాయకులు ఎం వి ఎస్ నారాయణ నకిరేకంటి నాగరాజు అజయ్ కుమార్ రామకృష్ణ రాయల రాములు మురళీకృష్ణ గోలి వెంకటేశ్వర్లు మేడిపల్లి కృష్ణ తదితరులు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# పట్టణ సభను బహిష్కరించిన స్థానికులు

**-వార్డు కౌన్సిలర్ రాకపోవడం ఏమిటని ప్రశ్న**

**ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** ప్రజాపాలన – పట్టణ ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా పట్టణ, మండలంలో జరిగిన పట్టణ, గ్రామ సభలు గురువారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో జరిగిన పట్టణ సభను స్థానికులు బహిష్కరించారు. మున్సిపల్ ఎన్నికల్లో 23వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కొండపల్లి సరిత ఇప్పటివరకు వార్డులో కనిపించకపోవడంతో ప్రజలంతా మూకుమ్మడిగా బహిష్కరించినట్లు తెలుస్తుంది. కౌన్సిలర్ గా గెలిచి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – పట్టణ ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమానికి కౌన్సిలర్ హాజరు కాకపోవటం ఏమిటని 23వ వార్డు ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. వార్డు కౌన్సిలర్ వ్యవహార శైలిపై ఆగ్రహం, అసహనం సైతం వ్యక్తం చేశారు. తమ వార్డు కౌన్సిలర్ వస్తేనే పట్టణ సభ కొనసాగించాలని డిమాండ్ చేశారు. దీంతో ఆ వార్డులో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దింతో అక్కడి నుంచి మున్సిపల్ అధికారులు, సిబ్బంది వెనుతిరిగారు.



# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

**- మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉపకరణాల పంపిణీ**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత**

**మణుగూరు, మార్చి 02, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వికలాంగుల కో–ఆపరేటివ్ కార్పొరేషన్ మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని అర్హులైన దివ్యాంగులకు స్కూటీలు, వీల్‌చైర్లు, ట్రై సైకిళ్లు వంటి ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... దివ్యాంగుల జీవితాన్ని సులభతరం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వావలంబనతో జీవించేలా సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం రూ. 28,70,000 విలువైన సహాయ ఉపకరణాలను 35 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే కొంతమంది దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించే దిశగా సొంతంగా వ్యాపారం చేసుకునేందుకు ఆర్థిక సహాయ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు వారి దైనందిన జీవితంలో సౌలభ్యం కలిగించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ జ్యోతి లెనిన్, తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో పల్నాటి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఎస్. గణేష్, భాగం రవి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికపై సోములగూడెంలో గ్రామ సభ

**పాల్వంచ, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** పాల్వంచ మండలం సోములగూడెం గ్రామపంచాయతీలో 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం కింద గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కేలోత్ సునీత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, గ్రామ దీపిక లోన్లు, పెన్షన్ దారుల ఎంపిక వంటి అంశాలపై చర్చించారు. అదేవిధంగా గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చే అంశంపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దేవదాస్ రాథోడ్, అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, అటవీ శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ కార్యదర్శి శ్యామ్ కుమార్, ఉపసర్పంచ్ ఏలిక నాగేశ్వరరావు, గ్రామ దీపిక రోజారాణి పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు, గ్రామస్థుల సమక్షంలో నిర్ణయించారు.




## ఘనంగా భద్రాచలం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**భద్రాచలం, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** భద్రాచలం బార్ అసోసియేషన్ 2026––27 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల అధికారులు కె. విద్యాసాగర్, శ్రీమన్నారాయణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శివ నాయక్, దుర్గా భవాని ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షుడిగా సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శిగా పూసల శ్రీనివాసాచారి, సంయుక్త కార్యదర్శిగా తాత లలిత, గేమ్స్ కార్యదర్శిగా బండి రాంప్రసాద్, లైబ్రరీ కార్యదర్శిగా పగడాల కవిత, మహిళా ప్రతినిధిగా తరుణి, సాంస్కృతిక కార్యదర్శిగా కొర్చ కృష్ణార్జున, ఖజాంచిగా దన్నాన రాము బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రమణారావు, ఎం. పలివెల నరసింహారావు, గొడవర్తి నాగరాజు, పోకల కృష్ణమోహన్, సురేష్ కుమార్, రేపాక కృష్ణకుమారి, అవులూరి సత్యనారాయణ, కె. ప్రకాష్, ఏవి కృష్ణప్రసాద్ తదితరులు, అలాగే సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ బెంచ్––బార్ మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంతో పాటు మొబైల్ కోర్టు వ్యవస్థను మెరుగుపరచడం, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎన్నికల అధికారులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రగిరి మార్ట్ ద్వారా సేంద్రియ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర:ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** సేంద్రియ వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్‌కు అందించి గిట్టుబాటు ధర పొందవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. సేంద్రియ పంటలు పండిస్తున్న గిరిజన రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాము పండించిన ఉత్పత్తులను ఎంత మోతాదులో సరఫరా చేయగలరో ముందుగానే నిర్ణయించుకుని, మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా ఐటిడిఏను సంప్రదించాలని తెలిపారు. ఈ మేరకు ఐటిడిఏ కార్యాలయంలోని వ్యవసాయ విభాగ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఉదయ్ కుమార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని, లేదా భద్రాచలంలోని భద్రగిరి మార్ట్‌ను ప్రత్యక్షంగా సందర్శించి తమ వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆసక్తి గల గిరిజన రైతులు తాము పండించిన సేంద్రియ ఉత్పత్తులను భద్రగిరి మార్ట్‌కు అందించి ఆర్థికంగా లబ్ధి పొందాలని ప్రాజెక్టు అధికారి కోరారు.

## ఐ డి ఓ సి కార్యాలయంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను కలెక్టరేట్ కార్యాలయ ంలోని ఐ డి ఓ సి కార్యాల యంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు, ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పిల్లల బావి తరాల వారికి తెలియజేయాలని , కులవృత్తిని ప్రోత్సాహకరంగా సాగే సూచనలు చేశారు, ప్రభుత్వం అందించే ఫలాలను గ్రామస్థాయి వరకు తెలియజేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బండి రాజు గౌడ్, బుర్ర ధనరాజ్ గౌడ్, కమ్మగారిని శంకర్ గౌడ్, పాసిని వెంకన్న గౌడ్, బొమ్మగాని రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, నరేష్ గౌడ్ ,పి విజయలక్ష్మి, పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు

## భద్రాద్రి రామయ్య దర్శనానికి పెరిగిన భక్తుల రద్దీ



**భద్రాచలం, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ఈ సంవత్సరం భక్తుల రద్దీ గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా సీతారాముల కళ్యాణం, పట్టాభిషేక మహోత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. దేవస్థానం గణాంకాల ప్రకారం మార్చి 2026లో 2,54,516 మంది భక్తులు దర్శనం పొందగా, గత సంవత్సరం మార్చి నెలలో 1,97,816 మంది మాత్రమే దర్శించుకున్నారు. అలాగే 2024--25 ఆర్థిక సంవత్సరంలో 23,51,790 మంది భక్తులు రాగా, 2025--26లో ఈ సంఖ్య 26,75,580కు పెరిగింది. పండుగల సందర్భంగా ఆలయం పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజామున నుంచే క్యూలైన్లు ఏర్పడి, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం పొందారు. కుటుంబ సమేతంగా కళ్యాణం, పట్టాభిషేకాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం జరిగేలా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. క్యూలైన్ వ్యవస్థను క్రమబద్ధీకరించడం, తాగునీరు, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, భద్రత వంటి అంశాల్లో చర్యలు తీసుకోవడం వల్ల రద్దీని సమర్థవంతంగా నియంత్రించారు. దేవస్థానం ఈవో దామోదరావు ఆధ్వర్యంలో నిర్వహణలో పలు మార్పులు తీసుకురావడం, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం వల్ల భక్తుల సంఖ్య పెరుగుతోందని భావిస్తున్నారు. సీతారాముల కళ్యాణం, పట్టాభిషేక మహోత్సవాల వైభవం, దేవస్థానం సమర్థ నిర్వహణ కలిసి భద్రాద్రి రామయ్యపై భక్తుల విశ్వాసాన్ని మరింత పెంచుతున్నాయి.

## గోదావరిలో స్వామివారి సుదర్శన చక్రానికి చక్రస్నానం

**- ముగిసిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు**

**- నేటి నుంచి నిత్యకల్యాణాలు పునరుద్ధరణ**



**భద్రాచలం, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో మార్చి 19 నుంచి ప్రారంభమైన వసంత ప్రయుక్త నవాహ్నిక బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిసాయి. చివరి రోజున స్వామి వారి సుదర్శన చక్రంకు పవిత్ర గోదావరి నదిలో చక్ర స్నానం నిర్వహిచారు. ముందుగా స్వామి వారి ఉత్సవమూర్తులను వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ మేళతాళాలు, భాజభజంత్రీలు, భక్తుల కోలాటాల మధ్య గోదావరి ఒడ్డున ఉన్న పునర్వసు మండపం వద్దకు తీసుకువచ్చారు. ఈ సమయంలో స్వామి వారికి విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, స్నపన తిరుమంజనం, హారతి సమర్పించారు. అనంతరం పవిత్ర గోదావరిలో సుదర్శన చక్రంకు సంప్రదాయబద్ధంగా చక్రసాన్నం జరిపారు. అలాగే సాయంత్రం రామాలయలంలో ధ్వజావరోహణం, దేవతా ఉద్వాసనం, ద్వాదశ ప్రదక్షిణలు, ద్వాదశారాదనలు నిర్వహించారు. యాగశాలలో పుష్పయాగం, పూర్ణాహుతిలతో బ్రహ్మోత్సవాలను పరిపూర్ణం చేశారు. సాయంత్రం శేష వాహనంపై స్వామి వారికి తిరువీధి సేవ నిర్వహించారు. ఇదిలా ఉండగా మార్చి 19 నుంచి నిలిచిపోయిన నిత్యకల్యాణాలు నేటి నుంచి పునరుద్ధరించనున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"

**- 99 రోజుల యాక్షన్ ప్లాన్**



**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02 :** కొత్తగూడెం కార్పొరేషన్ 21 డివిజన్ పరిధిలోని నాయకుల గూడెం గ్రామంలో కార్పొరేటర్ చింతల పూడి శ్రావణి అధ్యక్షతన వార్డు సభ నిర్వహించడం జరిగింది. ఈ సభను తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభించి గత రెండున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన సందేశాన్ని వివరించి, స్థానిక ప్రజలచే అభిప్రాయాలు, డివిజన్ సమస్యలను చర్చించి పలు అంశాలను తీర్మానించి మినిట్స్ బుక్ లో రాసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి , కొత్తగూడెం సొసైటీ మాజీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు మరియు, వ్యవసాయ అధికారి నర్మద ,21 వ డివిజన్ స్పెషల్ ఆఫీసర్ నాగరాజు , మునిసిపల్ అధికారి కిరణ్ , ఆశా వర్కర్స్ గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## గ్రంథాలయాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న చైర్మన్ పసుపులేటి వీరబాబు

**- నూతన గ్రంథాలయ పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు**

**- విజ్ఞానాన్ని పంచుటలో ముందంజలో చైర్మన్ వీరబాబు**



**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02 :** జిల్లా గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలో గ్రామపంచాయతీ నందు నూతన గ్రంథాలయం పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగినది గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అత్యంత చొరవ తీసుకొని పబ్లిక్ రీడింగ్ రూమ్ మంజూరు చేసారు. గ్రంథాలయలు దేవాలయాలని గ్రంథాలయాలు ఉపయోగించు కోవడం వల్ల మనిషి సమాజంలో ఒక మంచి ఆలోచనపరుడుగా మారడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని విద్యార్థినీ, విద్యార్థులకు భవిష్యత్తు పునాదులు వేసుకోవడానికి మార్గాలు అని సమాజంలో ఒక మనిషి మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలంటే గ్రంథాలయాలు అందులో ఉండే పుస్తకాలు పాత్ర అతి ముఖ్యమైనది అని పసుపులేటి వీరబాబు అన్నారు. అత్యంత చొరవ తీసుకొని గ్రంథాలయ ఏర్పాట్లు చేశారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటుకు గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి సహాయ సహకారాలను అందించారు. సర్వారంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉంది అని సర్పంచ్ సునీత, ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు. గ్రంథాల ఏర్పాటు చేయడంతో పని పూర్తి కాలేదని పౌరులు గ్రామ ప్రజలు దాన్ని వినియోగించుకున్నప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పుస్తకాలు అందించి సమాజ అభివృద్ధి పాటుపడాలని వీరబాబు గారు సూచించారు. టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధిలో వీరబాబు చేయుచున్న అభివృద్ధి రాష్ట్రంలోని మంచి పేరు పొందిందని గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వారం సర్పంచ్ సునీత, సహకార సొసైటీ మాజీ చైర్మన్ మండే వీర హనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కెఓసి పిట్ 3 నీ సింగరేణికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలి

**- టేకులపల్లి టిప్పర్ డ్రైవర్ల, క్లినర్ నిర్మాణ జనరల్ బాడీ**

**- టి యు సి ఐ నాయకులు షేక్ యాకుబ్ షావలి,పాయం వెంకన్న**



**టేకులపల్లి,ఏప్రిల్02,ప్రజాజ్యోతి:** మండలంలోని కెఓసి పిట్ -3ని సింగరేణికే కేటాయించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్ని టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి,మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్నలు డిమాండ్ చేశారు. టేకులపల్లి ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్,టియుసిఐ అనుబంధ బ్రాంచ్ కమిటీ నిర్మాణ జనరల్ బాడీ సమావేశాన్ని కుంజ వీరభద్రం, గుగులోత్ మథర్ ల ఆధ్వర్యంలో గురువారం జనరల్ బాడీ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి,సంఘం రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న పాల్గొని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోయగూడెం ఓసిలో బొగ్గు లోడింగ్ లేకపోవడం వలన టిప్పర్ ఓనర్లు,డ్రైవర్లు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దారపాడు ఓసి, నాణ్య మైన బొగ్గు రాకపోవడం వలన సింగరేణి అధికారులకూ కూడా ట్రాన్స్పోర్టేషన్ తలనొప్పిగా మారిందన్ని ఆయన తెలిపారు. డ్రైవర్లు జాగ్రత్తగా విధినిర్వహణలో వాహనాలు నడిపి ఓనర్ డ్రైవర్ల కుటుంబాలను ఈకష్ట సమయంలో అతి జాగ్రత్తగా నడిపి కాపాడాలని వారు డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో ప్రమాదాల జరిగితే డ్రైవర్లను నిద్రమత్తులో ఉండడంవల్ల ప్రమాదం జరిగిందని డ్రైవర్ పై నింద వేస్తారని వారన్నారు. డ్రైవర్లు ప్రతి ఒకరు తమ విధులు సరిగ్గా నిర్వర్తించాలని వారు కోరారు. కోయగూడెం ఓసి ని నమ్ముకుని ఇవాళ రైతులు టిప్పర్,బాడీ లారీలను ఈ ఎం ఐ ల పై కొనుక్కున్నారు. ఓసిలో లోడింగ్ సరిగా లేకపోవడం వల్ల బండ్ల కట్టలేక ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక సతమతమవుతున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కెఓసి పిట్ -3 అరబిందో ఫార్మసీకి కేంద్రం యాలం పాట టెండర్ కేటాయించడం వలన, అక్కడ కొత్త ఓసి పనులు ప్రారంభం కావడం లేదని ఈఓసి మీద ఆధారపడ్డ కుటుంబాలు అప్పుల పాలవుతున్నారని వారు అన్నారు. సివిల్ మెయింటెనెన్స్ టెండర్ వాటర్ సప్లై టెండర్లలో 10 నుండి 15 సంవత్సరాలు పని చేస్తున్న కార్మికులకు ఇక్కడ క్లీనింగ్ మిషన్ టెండర్ ఇవ్వడం వలన 8 మంది కార్మికులకు పని లేకుండా పోయిందని ఆవేదన చెందారు వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఇక్కడి ప్రజాప్రతినిధులు సింగరేణి అధికారులు కలసి ఉపాధి మెరుగయ్యే ఆలోచనలు చేయాలని ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జర్పుల సుందర్, నాయకులు షేక్ షఫీ, రాజేష్,చోటు,విసం కృష్ణ, సలీం,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,ఏప్రిల్ 02,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలం బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై మొక్కజొన్న కొనుగోలును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతులలో రైతులు మోసపోవద్దు అని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ముఖ్య ఏ జెండా అని అన్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా ప్రజలను మోసం చేసే దళారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాటిని అరికట్టే విధంగా చూడాలి అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి,సీనియర్ అసిస్టెంట్ రిజిస్టర్ రాజేష్,మండల ఏవో అన్నపూర్ణ ,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్,సొసైటీ డైరెక్టర్లు, సీఈఓ చారీ,దాస్ తండా సర్పంచ్ చందర్ సింగ్ రాథోడ్, ప్రెగళ్లపాడు సర్పంచ్ కోరం హనుమంతు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు,సంజయ్, మధురెడ్డి,భూక్యా సర్దార్,సుధీప్, రైతు లు,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తుల బైక్ ర్యాలీ



**చర్ల, ఏప్రిల్ 02: (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని హనుమాన్ భక్తులు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆయిల్ బంక్ ఏరియాలోని మారుతీ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం నుండి మొదలైన ర్యాలీ సాయిబాబా గుడి బస్టాండ్ రోడ్డు మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ పోలీస్ స్టేషన్ అంబేద్కర్ సెంటర్ మీదుగా భారీగా జైశ్రీరామ్ నినాదాలతో భక్తులందరూ హనుమాన్ జయంతి కి బైక్ ర్యాలీని నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి రోజున భారీగా హిందూ బంధువులందరూ ర్యాలీ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని మన ధర్మాన్ని మనం కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ బైక్ ర్యాలీని హిందూ బంధువులందరం హనుమాన్ భక్తులు అందరం భారీగా నిర్వహించామని రానున్న రోజుల్లో కూడా ఇదేవిధంగా హిందూ ధర్మాన్ని పరిరక్షణకై తమ వంతుగా అందరం కృషి చేస్తామని మినిలైనవారు కూడా భాగస్వామిలై మన ధర్మాన్ని కాపాడుకోవటంలో ముందుఉండాలని అన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రజలే దిశానిర్దేశం

**- ప్రజల భాగస్వామ్యంతోనే సుసంపన్న గ్రామ నిర్మాణం జరుగుతుంది**
**- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, మార్చి 02, (ప్రజాజ్యోతి) :** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే దానికి ప్రజలే దిశా నిర్దేశమని, ప్రజల భాగస్వామ్యంతోనే సుసంపన్న గ్రామ నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని సమితి సింగారం గ్రామపంచాయతీలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే వాటి పరిష్కాం –నికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజల భాగస్వామ్యం లేకుండా గ్రామాభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాలే అభివృద్ధికి మార్గదర్శకాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు సక్రమంగా చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజలకు వివరించి అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే గ్రామ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలనే ఆశతో దరఖాస్తులను స్వయంగా పాయంకు అందజేసి తమ బాధలను విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే ప్రతి దరఖాస్తును శ్రద్ధగా స్వీకరించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తాశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీఓ పల్నాటి వెంకటేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ జ్యోతి లెనిన్, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఏఈ. అరుంధతి, అగ్రికల్చర్ ఆఫీసర్ హారిక, ఎలక్ట్రికల్ ఏఈ లారెన్స్, ఐసీడిఎస్ సూపర్వైజర్ భద్రమ్మ, విద్యాశాఖ అధికారి నరసయ్య, సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్, ఏపీఎం ఐకేపీ సత్యనారాయణ, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు రహీం పాషా, మాదాటి రాజేష్, కొలపిన్ని మానస, కృష్ణవేణి, శ్రీదేవి, మంగతాయారు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మాజీ సర్పంచ్ కాటబోయిన నాగేశ్వరరావు, దొబ్బల వెంకటప్పయ్య, గణేష్, సిపిఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం పేదల నిరసన

**-తహసీల్దార్ కార్యాలయం ముట్టడి**

**పాల్వంచ, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరు కోసం పేదలు పెద్దఎత్తున నిరసన చేపట్టారు. సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు తీవ్రమైన ఎండను లెక్కచేయకుండా భారీ ప్రదర్శనగా తరలివెళ్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకత్వం సమక్షంలో అర్హులైన పేదలు తమ దరఖాస్తులను తహసీల్దార్‌కు అందజేశారు. దరఖాస్తులను స్వీకరించిన ఎమ్మార్వో వాటిని పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి పి. తులసీరామ్ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం పోరాడుతున్న పేదలకు పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను తక్షణమే పూర్తి చేసి, అర్హులైన పేదలను గుర్తించి మధ్యదళారీలకు అవకాశం లేకుండా లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని కబ్జా కోరల్లో ఉన్న భూములను వెలికితీయాలని ఆయన సూచించారు. పలుకుబడి కలిగిన కొందరు నాయకులు ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించు కుంటున్నప్పటికీ, అధికారులు చర్యలు తీసుకోవ డంలో విఫలమవుతున్నారని విమర్శిం చారు. పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే వారిని బెదిరించడం సరికాదని, ప్రతి పేదవారికి నివాసం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. పేదలను విస్మరిస్తే మరింత ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కే. సత్య, ఎస్.కే. నిరంజన్, వి. సత్యవాణి, పట్టణ కమిటీ సభ్యులు సులోచన, బి. కాంతి, గౌసియా, బి. మాధవి, బాస నారాయణ, ఎస్.కే. రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టిసన్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వద్ద వంటా వార్పుతో నిరసన**

**- డిమాండ్లు పరిష్కరించకపోతే ఏప్రిల్ 8 నుంచి నిరవధిక సమ్మె హెచ్చరిక**

**కొత్తగూడెం, ఏప్రిల్ 2 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బొల్లి వెంకటరాజు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ కార్యాలయం ముందు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ( టి.వి.ఏ.ఈ –జే.ఏ.సి) ఆధ్వర్యంలో ఆర్టిసన్ కార్మికులు వంటా వార్పు నిర్వహిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 వేల మంది ఆర్టిసన్ కార్మికులు సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటికీ పర్మినెంట్ చేయకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3, గ్రేడ్ 4 విధానాలను అమలు చేసి స్టాండింగ్ ఆర్డర్స్ ఇచ్చినా ప్రత్యేక సర్వీస్ రూల్స్ కారణంగా వారికి పూర్తి హక్కులు దక్కడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చినా రెండున్నర సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. కార్మికుల విద్యార్హతలను బట్టి డిప్లొమా చేసిన వారికి సబ్ ఇంజనీర్, డిగ్రీ చేసిన వారికి జూనియర్ అసిస్టెంట్, ఐటీఐ చేసిన వారికి జూనియర్ లైన్‌మన్ పోస్టులకు మార్పిడి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగంలో ఉండగా మరణించిన ఆర్టిసన్ కార్మికుల కుటుంబాలకు వెంటనే పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 1600 మంది అన్‌మాన్ వర్కర్లను ఆర్టిసన్‌లుగా గుర్తించాలని పీస్‌రేట్ కింద పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు, మీటర్ రీడర్లు, ఎస్.పి.ఏమ్ కార్మికులకు జీఓ నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను యాజమాన్యం తక్షణం పరిష్కరించకపోతే ఏప్రిల్ 8వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కొలగాని రమేష్, భూక్య రమేష్, పులి గణేష్ బాబు, రాజేష్, హేమంత్, మహిళా ప్రతినిధి శివరంజని తదితరులు పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. అలాగే జిల్లా జేఏసీ చైర్మన్ కూనరాజు శ్రీనివాస్, మహిళా నాయకులు రేఖా, గ్లోరీ పూర్ణిమ, నీలవేణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి జన్మదినోత్సవం సందర్భంగా పాల్వంచలో మహా పడిపూజ ఘనంగా నిర్వహణ



**పాల్వంచ, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** పాల్వంచలోని ప్రసిద్ధ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో పేరొందిన ఈ దేవాలయంలో భక్తుల రద్దీ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, పూజారులు బృందావనం నర్సింహమూర్తి, నగేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గురుస్వాములు, పూజారులు, దాతలను కొత్వాల శాలువాలతో సత్కరించారు. అనంతరం భజనా కార్యక్రమాలు భక్తి పరవశంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, కార్పొరేటర్లు సీరపు సుగుణ, చెరుకు భాగ్యలక్ష్మి, ఉత్సవ నిర్వాహకులు చావా కిషోర్, మారుతి నాగేశ్వరరావు, కేశబోయిన కోటేశ్వరరావు, రామాచారి, ఎన్‌పి చారి, డి రాము, బాబూ చారి, మహేష్ కుమార్, మల్లాల నాగేందర్, భట్టు మంజుల, పావని, పుప్పాల వెంకటేశ్వర్లు, రెడ్డిమళ్ల మణికంఠ, రామారావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే మహనీయుల జయంతిని నిర్వహిస్తుంది...

**- సంఘాలు డబ్బులు వాసులు చేయొద్దు...**
**- అలాంటి చర్యలకు పాల్పడితే కలెక్టర్ కు ఫిర్యాదు చేయండి...**
**- మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దూడపాక శివ**



**–కొత్తగూడెం, ఏప్రిల్ 2 ( ప్రజాజ్యోతి ) :** బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరిస్తుందని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దూడపాక శివ అన్నారు. ఈ విషయమై బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, వారి సిబ్బంది సమక్షంలో కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయన్నారు. ఈ సందర్భంగా మహనీయుల జయంతుల నిర్వహణకు కావాల్సిన ఖర్చులను ప్రభుత్వం నుంచే భరించాలని స్పష్టంగా నిర్ణయించారన్నారు. ఏ సంఘ నాయకుడు గానీ, వ్యక్తి గానీ “జయంతి పేరుతో” బయట ప్రజల నుండి డబ్బులు వసూలు చేయకూడదని, అలాంటి చర్యలకు పాల్పడితే వెంటనే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయాలని స్పష్టం చేసారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, డబ్బులు అడిగే వారి పై కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు ప్రారంభిస్తామని హెచ్చరించారు.

## భద్రాచలంలో భక్తురాలి బంగారు గొలుసు చోరీ కేసు నమోదు

**భద్రాచలం టౌన్ , ఏప్రిల్ 2 , ప్రజాజ్యోతి ,** భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల వేళ విషాదం చోటుచేసుకుంది. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన ఒక భక్తురాలి బంగారు గొలుసు చోరీకి గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ?ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుకు చెందిన చాకలి లక్ష్మి అనే మహిళ గత నెల 27న జరిగిన శ్రీరామనవమి వేడుకలను వీక్షించేందుకు భద్రాచలం వచ్చారు. ముందుగా గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించిన ఆమె, అనంతరం రామయ్య కల్యాణ మహోత్సవానికి వెళ్లారు. వేడుకల అనంతరం తన మెడలో ఉండాల్సిన సుమారు 37 గ్రాముల బంగారు గొలుసు కనిపించకపోవడంతో ఆమె కంగుతిన్నారు. ?చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంత వెతికినా గొలుసు లభించకపోవడంతో, బాధితురాలు గురువారం భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్యాంప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రద్దీని ఆసరాగా చేసుకునే దుండగులు ఈ చోరీకి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**-సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి**




**చుంచుపల్లి, ఏప్రిల్ 2 ( ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్,సీఐ జితేందర్,చుంచుపల్లి ఎస్సైలు రవి,ఉమ మరియు ఎస్సై జుబేదా,సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలోనే అత్యాధునిక వైద్యం

**- రిమ్స్ హాస్పిటల్ లో ఒకే రోజు మూడు భారీ ఆపరేషన్లు విజయవంతం**



**టేకులపల్లి,ఏప్రిల్ 02, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో వైద్య రంగంలో ఒక అరుదైన ఘనత నమోదైంది. స్థానిక రిమ్స్ హాస్పిటల్‌లో ఒకే రోజు మూడు కీలక శస్త్ర చికిత్సలు విజయ వంతంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది.పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఈ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాల సహాయంతో వైద్యులు కష్టమైన ఆపరేషన్లను విజయవంతం గా పూర్తి చేశారు. నిర్వహించిన ఆపరేషన్లు: హిస్టరెక్టమీ (గర్భ సంచి తొలగింపు) -- ఇది ఒక పెద్ద క్లిష్టమైన శస్త్రచికిత్స లిపోమా (కణితి గడ్డలు తొలగింపు)అపెండిక్స్ (24 గంటల తీవ్రమైన నొప్పితో అత్యవసర శస్త్రచికిత్స) ఈ మూడు శస్త్ర చికిత్స లను ఎంఎస్ సర్జన్స్ బృందం నిపుణులైన గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్ అనస్తీషియా వైద్యులు సమన్వయంతో నిర్వహించారు. శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాక, పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ నరేష్ ప్రత్యేకంగా పర్యవేక్షణలో చూసుకుంటున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపారు. ఆదివాసి గిరిజన ప్రాంతమైన టేకులపల్లిలో ఇలాంటి ఆధునిక వైద్య సేవలు అందుబాటు లో ఉండటం ప్రజలకు ఎంతో ఉపయోగం,స్థానికులు వైద్యుల సేవలను ప్రశంసిస్తున్నారు. ఆసుపత్రి నిర్వాహకులకు,డాక్టర్లకు రానున్న రోజుల్లో అధిక సంఖ్యలో ప్రజల ప్రాణాలు కాపాడాలని అన్నారు.

## మలేషియా పర్యటనలో ఎన్. సురేష్ రెడ్డి (ఎన్ఎస్ఆర్)




**పాల్వంచ, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** మలేషియా పర్యటనలో ఉన్న ఎన్. సురేష్ రెడ్డి (ఎన్ఎస్ఆర్) అక్కడి ప్రముఖులతో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మలేషియా ప్రధానమంత్రి, మలేషియా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, భారత అటార్నీ జనరల్ వెంకటరావును కలుసుకుని వ్యాపార సమావేశాలు, భారతదేశానికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, పాల్వంచకు చెందిన ఎడమ కంటి మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా వ్యాపార అవకాశాలు, ద్వైపాక్షిక సంబంధాలపై అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.పదవులు లేకపోయినా భారతీయ పౌరుడిగా దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయ వేదికలపై చాటడం విశేషమని, తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ ప్రాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం గర్వకారణమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కొయ్యూరులో గ్రామసభ కార్యక్రమం

**చర్ల, ఏప్రిల్ 02:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం కొయ్యూరులో నిర్వహించిన గ్రామసభలో చర్ల కొయ్యూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో జరుగుతున్న ఆరోగ్య సేవలను వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 99 రోజుల ప్రజాపాలనలో భాగంలో గత నెల 10వ తారీఖున జరిగినటువంటి స్పెషలిస్ట్ హెల్త్ క్యాంపులో 302 మంది ఆరోగ్య సేవలు పొందడం జరిగింది అని 30 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరికి గ్రామాల పరిధిలో ఆరోగ్య సిబ్బంది బిపి షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించడం జరుగుతుంది అని టీ హబ్ ద్వారా అన్ని పరీక్షలు చేయటం అదేవిధంగా టీ బీ అనుమానితులకు టీ హబ్ ద్వారా పరీక్షలు చేసి అందులో పాజిటివ్ వస్తే ఉచితంగా వైద్యం అందిస్తున్నామని గవర్నమెంట్ టీబీ వ్యాధిగ్రస్తులకు నెలకు వెయ్యిరూపాయల పారితోషికం కూడా ఇస్తున్నారని టి బి న్యూట్రిషన్ కిట్స్ కూడా ఉచితంగా ఇస్తున్నారని మలేరియా డెంగీ వంటి వ్యాధులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు.చిన్న పిల్లకు టీకాలు, గర్భిణీ స్త్రీలకు టీకాలు ,గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ రూపు మాపుటకు ఇప్పుడు హెచ్.పి. వీ టీకా 14 సంవత్సరాలు నిండిన విద్యార్థినులకు వెయ్యటం జరుగుతుంది అని రాబోయే ఎండాకాలం వడదెబ్బ తగలకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతి ఆశ దగ్గర ఓ.ఆర్.ఎస్ సరిపడ అందుబాటులో ఉంచటం జరిగిందని ఎవరికైనా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు రావాలని రాబోయే వర్షాకాలం మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా సరిపడ మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందుబాటులో ఉంచామని అదే




విధముగా లక్షణాలు లేకపోయిన మలేరియా ఉన్న వ్యక్తులను గుర్తించే కార్యక్రమం ఈనెల జరుగుతుంది అని జూన్ లో మలేరియా ప్రభావిత ప్రాంతాలలో దోమల మందు స్ప్రేయింగ్ చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్ ,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై బెదిరింపులు ఆపాలి

**- ఆదివాసి నాయకురాలు కణితి రజని**

**చర్ల ,ఏప్రిల్ 02 :( ప్రజా జ్యోతి ):** చర్ల మండల ఆదివాసీలకు వారి ప్రాంతంలోని సహజ వనరులపై పూర్తి చట్టబద్ధ హక్కులు ఉన్నాయని ఆదివాసి నాయకురాలు రజిని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ ముఖ్యంగా పేసా చట్టం 1996 ప్రకారం గ్రామ సభకు ఇసుక వనరులపై నిర్ణయాధికారం ఉందని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక క్వారీల నిర్వహణ గిరిజన సొసైటీలకే అప్పగించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, గిరిజనేతర కాంట్రాక్టర్లు అక్రమంగా జోక్యం చేసుకుంటూ పరిస్థితులను కలుషితం చేస్తున్నారని ఆరోపించారు. పచ్చని పల్లెల్లో శాంతియుతంగా జీవిస్తున్న ఆదివాసీల మధ్య విభేదాలు సృష్టిస్తూ, ముఖ్యంగా మహిళా ఇసుక సొసైటీలను లక్ష్యంగా చేసుకుని వివాదాలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. ఇటీవలి కాలంలో చర్ల మండలంలో ఇసుక ర్యాంపుల విషయంలో ఉద్రిక్తతలు అధికమయ్యాయని, కొంతమంది గిరిజనేతరులు స్వార్థ ప్రయోజనాల కోసం ఆదివాసీలను తప్పుదారి పట్టిస్తూ, వారి మధ్యే గొడవలు పెంచుతున్నారని పేర్కొన్నారు. వారి ప్రలోభాలకు లోనై కొందరు ఆదివాసీలు కూడా తమ సమాజానికే విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పరిస్థితులు ఎంత వరకు దిగజారిపోయాయంటే, అన్నదమ్ముల మధ్య, అక్కతమ్ముళ్ల మధ్య కూడా విభేదాలు పెరిగి, కుల పెద్దలు కూడా కుల బహిష్కరణలకు వెనుకాడని స్థితి ఏర్పడిందని తెలిపారు. ఇది మొత్తం ఆదివాసి సమాజ అభివృద్ధికి తీవ్ర అడ్డంకిగా మారిందని పేర్కొన్నారు. అందువల్ల, సోషల్ మీడియా ద్వారా గానీ, ప్రత్యక్షంగా గానీ ఆదివాసీలను బెదిరిస్తున్న గిరిజనేతరులపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ఆదివాసీలు ఏది నిజం, ఏది అబద్ధమో తెలుసుకుని ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. చట్టబద్ధంగా నడుస్తున్న ఆదివాసీ



ఇసుక రీచులను అడ్డుకునే గిరిజనేతరులను గ్రామాల్లో తిరగనీయకుండా సమాజం ఒక్కటై ముందుకు రావాలని సూచించారు. “మన ఊరు -- మన అభివృద్ధి” అనే నినాదంతో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, గిరిజనేతరులు తమ వైఖరి మార్చుకొని ఆదివాసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. లేనిపక్షంలో ఆదివాసి సమాజం తిరగబడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

**-జిల్లా పంచాయతీ అధికారి సుధీర్**

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాల-ప్రగతి ప్రణాళిక పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికేనని జిల్లా పంచాయతీ అధికారి సుధీర్ అన్నారు. గురువారం మండలవ్యాప్తంగా ఆయా పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించారు. గ్రామసభల ఆరంభంలో రాష్ట్ర గీతం ఆలపించి సభలను ప్రారంభించి సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ఆయా గ్రామపంచాయతీల్లో ప్రభుత్వం అమలుచేస్తున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, పెంచిన పింఛన్ల పథకాలపై గ్రామస్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. మోరంపల్లిబంజర్ పంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, ఎంపీడీవో జమలారెడ్డిలు పాల్గొని గ్రామాల్లో సమస్యలు ఉంటే సభలో తమ దృష్టికి తీసుకురావాలని, లబ్ధిదారులకు పింఛన్లు, ఇతరత్రా సమస్యలుంటే దరఖాస్తు చేసుకుంటే 99 రోజుల ప్రణాళికలో భాగంగా వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆయా పంచాయతీల్లో లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు సక్రమంగా అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని,



గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ గ్రామసభల్లో ఆయా పంచాయతీల సర్పంచ్, ఉపసర్పంచ్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో పట్టణ సభ

**ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి నివేదిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో గల వాటర్ ట్యాంక్ వద్ద నిర్వహించారు. వార్డులోని ప్రజలకు అవసరమయ్యే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రజిని, ఆర్పి మమత, అంగన్వాడీ టీచర్ సంధ్య, కాంగ్రెస్ నాయకులు ఆలేటి చిన్ని, ఝాన్సీ, సతీష్ పాసి, మాదాసు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ అంకిత్ సమక్షంలో అశ్వాపురం గ్రామసభకు పూర్వ వైభవం

**ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన**

**అశ్వాపురం, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలనను ప్రజల గడప దాకా తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రమంలో అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభలే ప్రజాపాలనకు పునాదులని తెలిపారు. గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు గ్రామస్థాయి సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను రూపొందించడమే గ్రామసభల ఉద్దేశమని చెప్పారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలనే లక్ష్యంతో గ్రామసభలను వేదికగా చేసుకుని విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500ల గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, చేయూత పింఛన్లు, గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలపై వివరిం చారు. త్వరలో అమలులోకి రానున్న ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం వంటి కార్యక్ర మాలపై కూడా సమాచారం అందించారు. పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, అర్హతలు, అవసరమైన పత్రాల వివరాలను తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. విద్య, వైద్యం గ్రామాభివృద్ధికి కీలకమని పేర్కొన్న కలెక్టర్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా పర్యవేక్షణ పెంచాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.



అలాగే వేసవి నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ గ్రామసభల్లో పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించాలని పిలుపునిచ్చారు. అశ్వాపురం గ్రామంలో అమలైన పథకాల వివరాలను సభలో వెల్లడించారు. రైతు భరోసా కింద 1,369 మందికి రూ.2.34 కోట్లు, ఇందిరమ్మ ఇండ్లు కింద 58 మందికి రూ.2.90 కోట్లు, గ్యాస్ సబ్సిడీ కింద 1,000 మందికి రూ.20.11 లక్షలు, చేయూత పింఛన్ల ద్వారా 803 మందికి రూ.19.33 లక్షలు, గృహజ్యోతి పథకం ద్వారా 1,156 మంది లబ్ధిదారులు, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ కింద 153 మందికి రూ.82.09 లక్షలు, 1,235 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.585.69 లక్షలు, వడ్డీ లేని రుణాల కింద రూ.28.14 లక్షలు అందించినట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపిస్తూ పారదర్శకతను పెంచే చర్యలు తీసుకున్నారు. అర్హులైన వారు మిగిలి ఉంటే వారి వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి తీర్మానాల రూపంలో నమోదు చేసి ఉన్నతాధికారులకు పంపాలని ఆదేశించారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, భూ సమస్యలు వంటి అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ సవర్లాల్, ఉపసర్పంచ్ తుళ్లూరు ప్రకాష్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంఈఓ వీరాస్వామి, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకు విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల పోరాటం- జెన్‌కోలో మహాధర్నా

**పాల్వంచ, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** పాల్వంచ స్థానిక ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు ముఖ్య సమస్యలను జేఏసీ నాయకులు వివరించార ు. కార్మికుల ప్రధాన డిమాండ్లలో బ్రిటిష్ కాలం నాటి 1947 స్టాండింగ్ ఆర్డర్‌ను రద్దు చేసి, ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ ప్రకారం ఏపీఎస్సిబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. అలాగే జెన్‌కోలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు క్వార్టర్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 4-12-2016 నాటికి ఐడి నంబర్ కలిగిన కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించాలని, ఆరవ దశ నిర్మాణంలో పని చేసిన కాంట్రాక్ట్



కార్మికులను ఏడవ దశలో ఆర్టిజన్లుగా తీసుకోవాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో ఇప్పటికే సీఎం, డీఎల్‌లకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎస్పీడీసీఎల్, ట్రాన్స్కో వివిధ విభాగాల్లో ధర్నాలు నిర్వహించిన అనంతరం, జెన్‌కోలో కూడా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. దీని ప్రకారం ఈ నెల 4వ తేదీ శనివారం (04-04-2026) కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో జెన్‌కో మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అనంతరం 7వ తేదీ మంగళవారం (07-04-2026) ఎన్‌పీడీసీఎల్ వరంగల్‌లో ధర్నా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల తరువాత కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే 8వ తేదీ బుధవారం (08-04-2026) నుంచి సమ్మెకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ప్రెస్‌మీట్‌లో జేఏసీ నాయకులు చైర్మన్ అనిల్ కుమార్ (హెచ్ 82 యూనియన్), కన్వీనర్ వెంకటేశ్వర్లు (1535 యూనియన్), కో-చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి (327 యూనియన్), కో-కన్వీనర్ సాయి బాబు (సిఐటియు యూనియన్), వైస్ చైర్మన్ నిమ్మల వెంకట్ రావు (టీఆర్‌వీకేఎస్ యూనియన్), కోశాధికారి రమేష్ (బీఎంఎస్ యూనియన్), జెన్‌కో కన్వీనర్ కృష్ణారెడ్డి, జెన్‌కో వైస్ చైర్మన్ తేజవత్ రమేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలు

**- గుండం, బద్దె గొర్రె కార్యక్రమాలు విజయవంతం**

**- తిరుపతమ్మ--గోపయ్య స్వామివారి కళ్యాణము వైభవంగా జరిగినది**

**- మహా అన్నదానంలో సుమారు 2000 మంది భక్తులకు ప్రసాదం**



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో నిర్వహించిన అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలు గురువారం విజయవంతంగా ముగిశాయి. ఉదయం అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించగా, అనంతరం బద్దె గొర్రె కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాల అనంతరం భక్తులకు దర్శనం కల్పించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరం తిరుపతమ్మ--గోపయ్య స్వామివారి కళ్యాణము అత్యంత వైభవంగా జరిగినది. గ్రామ మహిళా భక్తులు అమ్మవారికి సారె సమర్పించి ఆశీస్సులు పొందారు. కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులందరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. సుమారు 2000 మంది భక్తులు



అన్నప్రసాదం స్వీకరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు దగ్గరుండి పర్యవేక్షిస్తూ, కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. స్థానిక ఎస్సై విజయ్ సింహ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు. తదనంతరం సాయంత్రం 5 గంటల నుంచి స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించి మహోత్సవాలను విజయవంతంగా ముగించారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజారోగ్యంపై అవగాహన



**పాల్వంచ, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎంఅండ్హెచ్‌వో) డా. తుకారం రాథోడ్ పాల్వంచ పట్టణంలోని పాత ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "99 డేస్ ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం కింద గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రజారోగ్యంపై విస్తృత అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు. కాలానుగుణంగా వచ్చే జ్వరాలు, సంక్రమణ వ్యాధులను నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ, శుభ్రమైన తాగునీటి వినియోగం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. టి. ప్రతాప్ (ప్రోగ్రాం ఆఫీసర్-సిహెచ్ఐ), డా. దేవేందర్ రాజ్‌పుత్ (మెడికల్ ఆఫీసర్, పీహెచ్‌సీ ఉల్వనూరు) మరియు సంబంధిత ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సక్రియ భాగస్వామ్యంతో గ్రామసభ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు కీలకమైన ఆరోగ్య సందేశాలు చేరవేయబడ్డాయి.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం




**చర్ల, ఏప్రిల్ 02: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పంచాయితి కార్యాలయ ప్రాంగణంలో మేజరు గ్రామ పంచాయితీ లోసర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు . ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందటం లేదని గ్రామసభకు హాజరైన వారు ఆరోపించారు. ఈ సందర్భంగా చర్ల బిఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ దళారులు పార్టీ లోని దళారులతో పైరవీలతో అర్హులు కానివారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందరో నిరుపేదలు నిలువనీడలేక భరకాలు కట్టుకుని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల ప్రమేయంతో ప్రభుత్వ పథకాల పంపిణీ జరుగుతుందని అన్నారు. ఇంటిస్థలం లేనివాళ్లకు ఇండ్లు మంజూరయ్యాయి అని కొందరు లబ్దిదారులనుండి కమీషన్లు కూడ తీసుకున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. నిజమైన లబ్దిదారులకు అర్హులకు పథకాలు అందజేయకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అయన హెచ్చరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు రేగళ్ల సుధాకర్ మాట్లాడుతూ వికలాంగులకు పెన్షన్, వికలాంగులకు 35 కేజీల రేషన్ బియ్యం అందిస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు అమలు కావటం లేదని ఎన్నిసార్లు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి అప్లికేషన్ పెట్టిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మాకు అవి అందేలాగా చూడాలని అధికారులను కోరారు. సభకు హాజరైన ప్రజలు లేవనెత్తిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని అధికారులు అన్నారు.

## భక్తిశ్రద్ధలతో వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

**ఆళ్ళపల్లి. ఏప్రిల్2. ప్రజాజ్యోతి**

హనుమంతుడు సీతమ్మ వారి జాడను కనుగొని తిరిగి వచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, గురువారం ఆళ్ళపల్లి విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో "వీర హనుమాన్ విజయ యాత్ర" అత్యంత వైభవంగా నిర్వహించబడింది. జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న పలువురు ప్రముఖులు. కార్యకర్తలు పాల్గొన్నారు. వారిలో గౌరి శెట్టి శ్రీనివాసరావు. బోడకుంట బిక్షం. బూరుగడ్డ వెంకటేష్. తెలగాని శ్రీను. సంక కిరణ్. గుంతోజు నవీన్. తెలగాని సందీప్. తెలగాని రాము. కసన బోయిన నరేష్ హనుమంతుడి విజయ ప్రస్థానాన్ని స్మరిస్తూ, యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యంమన్నారు.

